'కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి'

లింగంపేట, జనవరి 23: మండలంలోని కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని ఎంపీపీ గరిబున్నీసా కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు గుడ్డు పెట్టాల్సి ఉండగా పెట్టకపోవడంతో ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించడంతో సప్లయ్ లేదన్నారు. ఇదే విషయాన్ని విద్యార్థులను అడుగగా సంక్రాంతి సెలవుల తర్వాత నుంచి నేటి వరకు గుడ్డు పెట్టలేదని, బోధన కూడా సరిగా చేయడం లేదని తెలిపారు. ఈ విషయాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆమె తెలిపారు.



సాదా బైనామాలకు.. మోక్షమెప్పుడో?

కామారెడ్డి, జనవరి 23(ఆంధ్రజ్యోతి):

తెల్ల కాగితాలపై జరిగిన భూముల క్రయ విక్రయాలకు చట్టబద్ధత కల్పించేందుకు గత ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అయితే ఈ సాదా బైనామా క్రమబద్ధీకరణ ప్రక్రియకు గత ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన రెవెన్యూ చట్టం అడ్డంకిగా మారింది. దీని సవరణకు ఆర్డినెన్స్ లేక శాసన సభలో బిల్లు ఆమోదించే ప్రక్రియ చేపట్టాల్సి ఉంది. ఈ క్రమంలో జాప్యం కారణంగా వేలాది మంది దరఖాస్తుదారులకు నిరీక్షణ తప్పడం లేదు. భూ వివాదాల పరిష్కారం, రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళనలో భాగంగా తీసుకువచ్చిన సాదాబైనామా క్రమబద్ధీకరణ ప్రక్రియ మూడున్నరేళ్లుగా నిలిచిపోవడంతో దరఖాస్తుదారులు నిరాశ చెందుతున్నారు. ఓ వైపు ధరణి సమస్యతో సతమతవుతున్న రైతులు మరో వైపు తాతలు, తండ్రుల కాలంలో తెల్ల కాగితంపై జరిపిన భూముల క్రయ విక్రయాలు చట్ట బద్ధత కోసం తాపత్రయ పడుతున్నారు. ఇటీవల కొత్త ప్రభుత్వం ఏర్పడడం ధరణిని ప్రక్షాళన చేస్తామని భూ సమస్యలు పరిష్కరిస్తామని చెబుతుండడంతో సాదా బైనామాలు సీదా అవుతాయో లేదో బాధితులు ఎదురు చూస్తున్నారు.

- దరఖాస్తుదారులకు తప్పని నిరీక్షణ
- ఏళ్లుగా సాదా బైనామాలకు దొరకని పరిష్కారం
- జిల్లా వ్యాప్తంగా 11వేలకు పైగా సాదా బైనామాలకు దరఖాస్తులు
- ఇందులో 7 వేలకు పైగా దరఖాస్తులు తిరస్కరణ
- పెండింగ్‌లో 4వేలకు పైగా దరఖాస్తులు
- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతులు

11 వేలకు పైగా దరఖాస్తులు

జిల్లాలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో సాదా బైనామాల కింద భూముల కోసం వేల మందే రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. గత మూడున్నరేళ్ల కిందటే సాదా బైనామాలను పరిష్కారిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దీంతో చాలా మంది రైతులు దరఖాస్తులు చేసుకుంటూ వచ్చారు. దీనిపై గత ప్రభుత్వం ప్రస్తవన తీయడం కాలం వెళ్లదీస్తూ వచ్చింది. చివరకు ఆ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయింది. కొత్త ప్రభుత్వం కొలువు దీరింది. కామారెడ్డి డివిజన్‌లో ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయి. కామారెడ్డి డివిజన్‌లో 7,163 దరఖాస్తులు రాగా ఎల్లారెడ్డిలో 2,390, బాన్సువాడలో 1,899 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తులపై గతంలోనూ రెవెన్యూ అధికారులు విచారణ సైతం చేపట్టారు. నిబంధనల ప్రకారం లేని దరఖాస్తులను తిరస్కరించినట్లు సంబంధితశాఖ అధికారులు చెబుతున్నారు.

7వేల దరఖాస్తుల తిరస్కరణ

తెలంగాణ ఏర్పాటైన తర్వాత సమస్యల పరిష్కారం కోసం సాదా బైనామాల ద్వారా రికార్డులో పేర్లు మార్పుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. 2017లో తొలిసారి 2020లో మరోసారి అవకాశం కల్పించింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజన్‌ల పరిధిలో 11,452 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 7,263 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. స్పష్టమైన వివరాలు, పూర్తి సమాచారం లేకపోవడం, ప్రభుత్వ భూములకు హక్కులు కావాలని కోరుకోవడం తదితర కారణాలతో వీటిని పక్కన పెట్టినట్లు అధికారులు చెబుతున్నారు. పరిష్కారానికి రెవెన్యూ శాఖ నుంచి ఎలాంటి మార్గదర్శకాలు రాకపోవడంతో ఇంకా 4,189 దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉన్నాయి.

కార్యాలయాల చుట్టూ బాధితులు

నాలుగైదు దశాబ్దాల కిందట వ్యవసాయ భూములు, ఇళ్ల స్థలాల క్రయ, విక్రయాలు కేవలం తెల్లకాగితం పైనే జరిగేవి. ఆ తర్వాత కొన్నాళ్లకు స్టాంప్ పేపర్లపై రాసుకునేవారు. తమ పూర్వికులు ఇతరులకు స్థలాలు విక్రయించినట్లు చిన్న కాగితం ముక్క ఉన్న సంబంధిత వారసులు వాటి జోలికి వెళ్లేవారు కాదు. ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయి. భూముల ధరలు పెరగడంతో స్థిరాస్థి వ్యాపారం జోరందుకుంది. రికార్డులో తమ పేర్లు ఉన్నాయంటూ కొందరు తిరగబడుతున్నారు. ఫలితంగా వివాదాలకు ఆస్కారం ఏర్పడడంతో అనేక మంది ఈ సమస్యలపైనే కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఏ ఒక్క భూ సమస్యలు లేకుండా చూస్తామని ధరణిని ప్రక్షాళన చేస్తామని ప్రత్యేక కమిటీని సైతం ఏర్పాటు చేసింది. సాదా బైనామాలను సైతం పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రభుత్వమైనా సాదా బైనామాలను పరిష్కరించాలని భూ వివాదాలు లేకుండా చూడాలని బాధితులు కోరుతున్నారు.

కౌలాస్ కోటపై.. రెపరెపలాడనున్న మువ్వన్నెల జెండా!

- చరిత్రలో తొలిసారి కోటపై ఎగరనున్న త్రివర్ణ పతాకం
- ఎమ్మెల్యే కృషితో సాగుతున్న పనులు
- కోటపై జెండా ఎగురనుండటంతో ఆనందంలో గ్రామస్థులు


కౌలాస్ కోట ముఖ ద్వారం


జెండా ఎగురవేయడానికి కోటపై నిర్మిస్తున్న గద్దె

పెద్ద కొడప్‌గల్, జనవరి 23: కౌలాస్‌కోట అంటే నిన్నటి వరకు కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని కౌలాస్ గ్రామంలో గల చారిత్రాత్మక కోట అని అందరికి తెలిసిన సమాచారమే. అయితే అటువంటి కోటపై ఈ సారి గణతంత్ర వేడుకలు నిర్వహించాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్‌రావ్ నిర్ణయించడంతో మరోసారి ఈ కోట వెలుగులోకి వచ్చింది. దీంతో ఈ నెల 26న గణతంత్ర వేడుకలు నిర్వహించడానికి అధికారులు శరవేగంగా పనులు చేపడుతున్నారు. దీంతో కోటకు వెళ్లే రహదారి పనులతో పాటు, కోటకు వెళ్లడానికి అడ్డంగా ఉన్న చెట్లను తొలగించడం, వాగులో నుంచి ప్రజలు కోటకు వెళ్లడానికి వీలుగా వాగుపై పైపులు వేసి తాత్కాలికంగా వంతెనను ఏర్పాటు చేశారు. ఎన్నో సంవత్సరాలుగా తమ గ్రామ కోటను చూసేందుకు జుక్కల్ నియోజకవర్గ ప్రజలు భారీగా వస్తుండటంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మరుగున పడిన కోట చరిత్ర

కౌలాస్ కోటకు వందల సంవత్సరాల చరిత్ర ఉంది. ఈ కోటను శాతవాహనులు, చాళుక్యులు, కాకతీయులు పాలించారని చరిత్ర ఉంది. ఎంతో చరిత్ర గల ఈ కోట రానురాను పాలకులు పట్టించుకోకపోవడంతో కోట చరిత్ర మరుగున పడింది. దీంతో పాటుగానే కోట శిథిలావస్థకు చేరింది. గ్రామస్థులు ఎన్నోసార్లు కోటకు మరమ్మతులు చేసి కోటకు పూర్వ వైభవం తేవాలని కోరినా పాలకులు పట్టించుకోకపోవడంతో కోట శిథిలావస్థకు చేరింది. అయితే గత 5 సంవత్సరాల క్రితం జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ కౌలాస్ గ్రామంను దత్తత తీసుకోవడంతో కోట పునర్నిమాన కార్యక్రమంలో భాగంగా రూ.40లక్షల నిధులు విడుదల కాగా కోటకు మరమ్మతులు చేయించారు. అంతటితో పనులు ఆపి వేయడంతో కోట శిథిలా వస్థకు చేరుకుంది.

కోటపై జెండా ఎగురవేయాలని ఎమ్మెల్యే సంకల్పం

ఎంతో చారిత్రాత్మక విశిష్టత కలిగిన కోటపై గణతంత్ర దినో త్సవం నాడు జాతీయ జెండా ఎగురవేయాలని జుక్కల్ ఎమ్మె ల్యే తోట లక్ష్మీకాంత్‌రావ్ సంకల్పం చేసుకున్నారు. గత కొన్ని రోజుల కిందట ఈ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వ హించగా, కార్యక్రమానికి హాజరైన తోటకు గ్రామస్థులు కోట విశిష్టత, కోట ప్రాధాన్యత గురించి వివరించారు. దీంతో ఇదే కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌ను కోటను బాగు చేయించడంతో పాటు రిపబ్లిక్ డే నాడు జాతీయ జెండా ఇక్కడి నుంచే ఎగుర వేయాలని ఆదేశాలు జారీ చేయడంతో పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కలెక్టర్ పనులు చేయించే బాధ్యతను జుక్కల్ ఎంపీడీవోకు అప్పగించారు. దీంతో కోటకు వెళ్లే రహదారి పనులు జోరుగా సాగుతున్నాయి. కోటకు వెళ్లే మెట్ల మార్గంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడంతో వాగుపై తాత్కాలిక వంతెన ఏర్పాటు పనులు, కోటపై గద్దె నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ పనులను జుక్కల్ ఎంపీడీవో పర్యవేక్షిస్తున్నారు.

కోటకు పూర్వ వైభవం వచ్చేనా?

ఎన్నో సంవత్సరాలుగా కౌలాస్ కోట అభివృద్ధి చేయాలని గ్రామస్థులతో పాటు జుక్కల్ నియోజక వర్గ ప్రజలు ఆశిస్తున్న కోట అభివృద్ధి మాత్రం జరగలేదు. నూతనంగా జుక్కల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన తోట లక్ష్మీకాంత్‌రావ్ కోటకు పునర్వైభవం తీసుకురావాలనే సంకల్పంతో ఇక్కడి నుంచి తొలిసారిగా జాతీయ జెండాను ఆవిష్కరించాలని తలిచారు. దీంతో కోట తిరిగి పునర్వైభవం దిశగా సాగుతుందని నమ్మకంతో గతంలో ఎన్నడూ లేని విధంగా గణతంత్ర దినోత్సవం నాడు జాతీయ జెండా ఎగురవేయాలని పట్టుదలతో ఉన్నారు. అయితే ఈ అభివృద్ధి ఇంతటితో ఆగి పోకుండా ఇక్కడి నుంచి కోట అభివృద్ధి జరిగితే తమ గ్రామం రాష్ట్ర స్థాయిలో పేరు మారుమోగుతుందని గ్రామస్థులు ఆకాంక్షిస్తున్నారు, మరి గ్రామస్థుల కోరిక నెరవేరుతుందో లేదో చూడాలి మరి.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ సింధూశర్మ

గంజాయి, పేకాట, మత్తు పదార్థాలను ఉక్కుపాదంతో అణిచి వేయాలి

ఎస్పీ సింధూశర్మ

కామారెడ్డి టౌన్, జనవరి 23: గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, పేకాట, జూదం తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కుపాదంతో అణిచి వేయాలని ఎస్పీ సింధూశర్మ తెలిపారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి డీఎస్పీ, సీఐలను, ఎస్ఐలను అడిగి కేసు ఫైళ్లను పరిశీ లించినట్లు తెలిపారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని, మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, సాంకే తిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మిస్సింగ్ కేసులను ఛేదించాలని తెలిపారు. విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని, శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేరాలు జరగకుండా ప్రోయాక్టివ్ పోలిసింగ్ విధులు నిర్వహించాలని అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సమూలంగా నిర్మూలించాలని తెలిపారు. అధికారులు సిబ్బంది టీం వర్క్‌లతో ముందుకు వెళ్లాలని, ప్రతీ అధికారి పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలను ఉక్కుపాదంతో అణిచి వేయాలని కేసుల్లో పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జీలు, పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగి వారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. అనంతరం విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని గుర్తించి వారికి రివార్డులు అందించారు. ఈ సమావేశంలో ట్రైనింగ్ ఐపీఎస్ కాజోల్‌సింగ్, ఏఎస్పీ నరసింహారెడ్డి, డీఎస్పీలు ప్రకాష్, శ్రీనివాస్, జగన్నాథరెడ్డి, మదన్‌లాల్, శ్రీనివాస్, సంతోష్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్


ఈఎస్ఎంఎస్ యాప్‌పై అధికారులకు అవగాహన

కామారెడ్డి టౌన్, జనవరి 23: ఈఎస్ఎంఎస్(ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టం)యాప్‌పై కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో దక్షిణాది రాష్ట్రాల చీఫ్ ఎలక్షన్ కమీషనర్‌లు, ఆయా జిల్లాల ఎన్నికల అధికారులకు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం అధికారి సంతోష్ ప్రతారియా మాట్లాడుతూ డబ్బు, మద్యం ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే సామగ్రిని పట్టుకుని ఆ వివరాలు ఈఎస్ఎంఎస్ యాప్‌లో అప్‌లోడ్ చేసే విధానం, వాహనాలను తనిఖీ చేసే పద్ధతిపై జిల్లాలోని ఫ్లయింగ్ స్క్వాడ్, సర్విలెన్స్ స్టాటిస్టికల్ టీమ్ అధికారులకు తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలోని ఫ్లయింగ్ స్క్వాడ్, సర్విలెన్స్ స్టాటిస్టికల్ టీమ్‌లు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాహనాల తనిఖీల్లో నగదు, మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువులను టీం సభ్యులు పరిశీలించి పట్టుకోవాలని తెలిపారు. తనిఖీల్లో మద్యం దొరికితే మద్యంను ఎక్సైజ్ అధికారులకు అప్పగించాలని తెలిపారు. పట్టుబడిన నగదు వివరాలను నోడల్ అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మనుచౌదరి, సీపీవో రాజారాం తదితరులు పాల్గొన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజా సమస్యలు వినే పరిస్థితి లేదు!

- కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంది
- లెండి ప్రాజెక్టు పనులపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళతా
- మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి లెండి ప్రాజెక్టు పూర్తి చేయాలి
- టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం


లెండి ప్రాజెక్టు పనులను పరిశీలిస్తున్న ప్రొఫెసర్ కోదండరాం

మద్నూర్, జనవరి 23: గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నోసార్లు ప్రజల సమస్యలను విన్నవించినా పట్టించుకునే పరిస్థితి ఉండేది కాదని తెలంగాణ జన సమితి (టీజేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు. మంగళవారం మద్నూర్ శివారులో గల మహారాష్ట్రలోని లెండి ప్రాజెక్టు పనులను ఆయన పరిశీలించారు. అనంతరం కోదండరాం విలేకరులతో మాట్లాడారు. మహారాష్ట్ర, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల ఆధ్వర్యంలో 1985లో లెండి ప్రాజెక్టు కోసం ఒప్పందం చేసుకుని.. 1987 నుంచి ప్రాజెక్టు పనులు ప్రారంభమయ్యాయన్నారు. అప్పటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్‌బీ చౌహాన్, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి సీఎం ఎన్టీ రామారావు మధ్య ఒప్పందం కుదరడంతో పనులు ప్రారంభించినట్లు గుర్తు చేశారు. ప్రాజెక్టుకు అయ్యే ఖర్చులో మహారాష్ట్ర 62 శాతం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 38 శాతం చొప్పున ఒప్పందం కుదిరిందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి, పునరావాసం కలుపుతూ 800 కోట్లు అవసరం అవుతాయన్నారు. ప్రాజెక్టుకు 14 గేట్లు ఉండగా, 8 ఏళ్ల క్రితం 10 గేట్లు పూర్తి చేశారని, ఇంకా 4 గేట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అంతర్‌రాష్ట్ర లెండి ప్రాజెక్టు పూర్తయితే.. జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్, బిచ్కుంద మండలాల్లో 25 వేల ఎకరాలకు సాగునీరు వస్తుందని అన్నారు. అయితే నల్లరేగడి భూములు కోల్పోయిన రైతులు ఆందోళనలు చేయడంతో మహారాష్ట్ర ప్రభుత్వం పనులను పెండింగ్‌లో పెట్టిందన్నారు. ఆ తర్వాత కాలంలో ఈ రెండు రాష్ట్రాల నిర్లక్ష్యం కారణంగా లెండి ప్రాజెక్టు పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. గత తెలంగాణలోని కేసీఆర్ ప్రభుత్వం లెండి ప్రాజెక్టు గురించి పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. అందువల్ల ఈ విషయమై ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళతామని చెప్పారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి పనులు పూర్తి చేస్తే ఇక్కడి రైతులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో తాము కూడా మిత్రపక్షంగా ఉన్నందు వల్ల లెండి ప్రాజెక్టు పనులపై పూర్తి వివరాలు ప్రభుత్వానికి వెల్లడిస్తామన్నారు. రైతులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ కార్యాలయంలో టీటీసీ ఉత్తీర్ణత సర్టిఫికెట్‌లు

నిజామాబాద్ అర్బన్, జనవరి 23 : గత ఏడాది ఆగస్టులో నిర్వహించిన టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, హిందుస్తాని, కర్నాటక మ్యూజిక్)కు సంబంధించిన ఉత్తీర్ణత సర్టిఫికెట్లను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్‌వీ దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తీర్ణులైన అభ్యర్థులు నూతన కలెక్టరేట్‌లోని రూమ్ నంబరు. 103లో హాల్‌టికెట్, ఆధార్ కార్డు జిరాక్సులు సమర్పించి ఉత్తీర్ణత సర్టిఫికెట్ పొందాలన్నారు.


కేంద్రీయ విద్యాలయంలో చిత్రలేఖనం పోటీలు



పోటీలలో పాల్గొన్న విద్యార్థులు


నిజామాబాద్ అర్బన్, జనవరి 23 : నగర శివారులోని కేంద్రియ విద్యాలయంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి-పరాక్రమ్ దీవస్‌లో భాగంగా పరీక్షపే చర్చ 2024పై ఇంటర్ స్కూల్ చిత్రలేఖనం పోటీలను మంగళవారం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వివిధ పాఠశాలలకు చెందిన 9-12 తరగతులకు చెందిన వందలాది మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. విద్యార్థులకు చిత్రలేఖనంకు సంబంధించిన సామాగ్రిని కేంద్రీయ విద్యాలయం వారు అందించారు. ఈ పోటీలలో బోర్గాం(పి) జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పి.సుమీశ మొదటి స్థానంలో నిలువగా, బోధన్ కేంద్రీయ విద్యాలయంలో 10వ తరగతి చదువుతున్న డి.పర్నిక రెండవ స్థానం, జెడ్పీహెచ్ఎస్ బోర్గాం పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న హిందు మూడవ స్థానం, ఏహెచ్‌పీ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న మనోజ్ నాల్గవ స్థానంలో, బోర్గాం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మధుప్రియ ఐదవ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు విద్యార్థులకు ప్రశంసాపత్రంతో పాటు ఎగ్జామ్ వారియర్స్ పుస్తకాలను అందించి అభినందించారు.
























ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	మిరాజ్ సినిమాస్ - చందానగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఎస్‌2 సోమ - మల్లాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట
జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
నెక్లెస్ సత్య - కవాడిగూడ	టివోలి - సికింద్రాబాద్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
	జె.పి.సినిమాస్ - చందానగర్

నకిలీ 'పోచంపల్లి'!

పోచంపల్లి ఇక్కత్ పేరిట ప్రింటింగ్ చీరలు

భూదాన్‌పోచంపల్లిలో విజిలెన్స్ తనిఖీలు

200 ప్రింటింగ్ చీరలు సీజ్

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

భూదాన్‌పోచంపల్లి, జనవరి 23: పోచంపల్లి ఇక్కత్ పేరిట విక్రయిస్తున్న 200 ప్రింటింగ్ చీరలను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రూ.30వేల విలువైన చీర రూ.1,200, రూ.7 వేల విలువైన చీర రూ.300కే విక్రయిస్తున్నట్లు గుర్తించారు. పోచంపల్లి ఇక్కత్ బ్రాండ్ పేరుతో నకిలీ పట్టు చీరలు అమ్ముతున్నారనే ఫిర్యాదుతో తెలంగాణ ఎన్‌ఫోర్స్‌మెంట్, హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్స్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశం ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు యాదాద్రి జిల్లా భూదాన్‌పోచంపల్లిలోని వస్త్ర దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. సూరత్ తదితర ప్రాంతాల నుంచి ప్రింటింగ్, పవర్‌లూమ్ మిల్లులపై తయారైన వస్త్రాలను చేనేత వస్త్రాలుగా, పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలుగా విక్రయిస్తున్న దుకాణదారులకు నోటీసులు జారీ చేసి వారి నుంచి వస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ - ఏకేఎల్‌బీ హ్యాండ్లూమ్ మార్కెట్‌లోని పలు వస్త్ర దుకాణాలను పట్టణంలోని ప్రధాన రహదారిపై గల మరి కొన్ని వస్త్ర దుకాణాలపై దాడులు జరిపి నకిలీ చీరలు, ప్రింటింగ్ చీరలు, మిల్లు వస్త్రాలను సీజ్ చేశారు. పట్టణంలోని 12 దుకాణాల నుంచి సుమారు 200 ప్రింటింగ్ చీరలను స్వాధీనం చేసుకున్నారు. చేనేత రిజర్వేషన్ యాక్ట్‌ను ఉల్లంఘించడంతో పాటు పోచంపల్లి ఇక్కత్ చీరల డిజైన్లను ప్రింటింగ్ చేసిన వస్త్రాలను విక్రయించడం నేరమని వెంకటేశం చెప్పారు. చేనేత రక్షణ చట్టం సెక్షన్-6 కింద వారికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. జియోగ్రాఫికల్ ఇండికేషన్ యాక్ట్-జీఐఏ (పేటెంట్ హక్కులు) కలిగిన పోచంపల్లి చేనేత టైఅండ్‌డై ఇక్కత్ వస్త్రాల డిజైన్లను కొందరు బడా మిల్లు వ్యాపారులు ప్రింటింగ్ చేసి అతి చౌక ధరకు విక్రయిస్తూ తమకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ఇటీవల భూదాన్‌పోచంపల్లి సందర్శించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు చేనేత కార్మికులు విన్నవించుకున్నారు. ఇదే సమస్యపై 'పేటెంట్‌కు పోటు.. చేనేతకు చేటు' శీర్షికన ఈ నెల 15న 'ఆంధ్రజ్యోతి'లో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. నకిలీ చీరల విక్రయాలను నియంత్రించాలని తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెంకటేశం చెప్పారు.



వస్త్ర దుకాణాల్లో తనిఖీ నిర్వహిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వెంకటేశం

అవిశ్వాసానికి మద్దతుగా చేతులెత్తారు

భువనగిరి, నేరేడుచర్ల మునిసిపాలిటీల్లో నెగ్గిన తీర్మానాలు

- అవినీతి ఆరోపణలు చేస్తూ ప్రవేశపెట్టిన కౌన్సిలర్లు
- కొత్తగూడెంలో అవిశ్వాసానికి కలెక్టర్‌కు వినతి పత్రం
- మీర్‌పేటలోనూ తీర్మానం ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధం

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మునిసిపల్ రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. భువనగిరి జిల్లా భువనగిరి, సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మునిసిపాలిటీల్లో మంగళవారం పెట్టిన అవిశ్వాస తీర్మానాలు నెగ్గాయి. భువనగిరి మునిసిపాలిటీలో మొత్తం 35 మంది కౌన్సిలర్లు ఉండగా, స్థానిక ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉన్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 15, కాంగ్రెస్‌కు 11, బీజేపీకి 7, ఇతరులు ఇద్దరు గెలిచారు. ప్రస్తుతం బీఆర్ఎస్ తరఫున 20, కాంగ్రెస్ నుంచి 9, బీజేపీ నుంచి ఆరుగురు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అవిశ్వాస తీర్మానానికి వీరిలో 31 మంది హాజరయ్యారు. తీర్మానాన్ని బలపరుస్తూ అంతా (బీఆర్ఎస్ 16, కాంగ్రెస్ 9, బీజేపీ 6) చేతులెత్తారు. దీంతో అవిశ్వాస తీర్మానం నెగ్గిందని ప్రిసైడింగ్ అధికారి ప్రకటించారు. సమావేశానికి చైర్మన్, వైస్‌చైర్మన్‌తోపాటు వారికి మద్దతుదారులైన ఇద్దరు బీఆర్ఎస్ కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. వ్యక్తిగత కారణాల పేరిట తీర్మానానికి ముందే చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య తమ పదవులకు రాజీనామా చేశారు. అలాగే, సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మునిసిపల్ చైర్మన్ జయబాబుపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఇక్కడ మొత్తం 15 వార్డులు ఉండగా.. 2020లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఏడుగురు, కాంగ్రెస్ నుంచి ఏడుగురు, సీపీఎం నుంచి ఒకరు గెలుపొందారు. తాజా రాజకీయ పరిణామాల్లో బీఆర్ఎస్ నుంచి ముగ్గురు, కాంగ్రెస్ నుంచి 10 మంది, సీపీఎం నుంచి ఒకరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇద్దరు ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. మంగళవారం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి హాజరైన 13 మందీ చేతులెత్తి మద్దతు తెలిపారు. దీంతో చైర్మన్ జయబాబుపై అవిశ్వాసం నెగ్గినట్లు ప్రిసైడింగ్ అధికారి, హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి ప్రకటించారు. ఎన్నికల సంఘం నుంచి అనుమతి వచ్చిన అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందని తెలిపారు. భువనగిరి, నేరేడుచర్ల మునిసిపాలిటీల్లో చైర్మన్లు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపిస్తూ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించడం గమనార్హం. ఇక, కొత్తగూడెం మునిసిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మిని తొలగించేందుకు అవిశ్వాస తీర్మానానికి అవకాశం కల్పించాలని కోరుతూ 22 మంది కౌన్సిలర్లు మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ డా. ప్రియాంక అలాకు వినతి పత్రం అందజేశారు. అలాగే, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేటలోనూ అవిశ్వాసానికి రంగం సిద్ధమవుతోంది. 2020లో జరిగిన ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ నుంచి ముగ్గురు సభ్యులే గెలిచారు. వారిలో ఒకరు బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ తరఫున 19 మంది; బీజేపీ తరఫున 16 మంది గెలిచారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముగ్గురు బీఆర్ఎస్, ఒక ఇండిపెండెంట్, మరో బీజేపీ సభ్యుడు కాంగ్రెస్‌లో చేరారు. దాంతో, ఆ పార్టీ బలం ఏడుకు చేరింది. బీజేపీకి ప్రస్తుతం 14 మంది సభ్యులు ఉన్నారు. తాజాగా, కాంగ్రెస్, బీజేపీ సభ్యులు ప్రతిపాదిస్తున్న అవిశ్వాస తీర్మానానికి బీఆర్ఎస్‌లోని మెజారిటీ సభ్యులు కూడా అంతర్గతంగా మద్దతు తెలుపుతున్నట్లు సమాచారం. అవిశ్వాసం నెగ్గితే బీజేపీకి మేయర్, కాంగ్రెస్‌కు డిప్యూటీ మేయర్ పదవి ఇవ్వాలని ఒప్పందం సైతం చేసుకున్నట్లు తెలిసింది.



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మునిసిపాలిటీలో అవిశ్వాసానికి మద్దతుగా చేతులెత్తిన కౌన్సిలర్లు

యువకుడి చేతిలో పేలిన బాణసంచా

నేరేడుచర్లలో అవిశ్వాస తీర్మానం నెగ్గిన తర్వాత బయట కొందరు యువకులు బాణసంచా కాల్చారు. నేరేడుచర్లలోని రాజీవ్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్త అరిగెల రవి బాణసంచా కాల్చుతుండడంతో పొరపాటున అది చేతిలో పేలడంతో కుడిచేతి వేళ్లు తెగిపోయాయి. ప్రాథమిక చికిత్స అనంతరం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి, అక్కడి నుంచి హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు.

అవిశ్వాసాలకు వ్యతిరేకంగా అప్పీళ్లు

- హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించిన మునిసిపల్ చైర్‌పర్సన్‌లు
- ప్రభుత్వానికి నోటీసులు జారీ



హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): తమపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాలను అడ్డుకోవాలని కోరుతూ పలు మునిసిపాల్టీల చైర్‌పర్సన్‌లు, నగరాల మేయర్‌లు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. ఇప్పటికే సింగిల్ జడ్జి వీరి పిటిషన్లను కొట్టేయడంతో ఆ తీర్పుపై డివిజన్ బెంచ్‌లో అప్పీళ్లు దాఖలు చేశారు. చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్‌ల ధర్మాసనం ఈ పిటిషన్‌లను మంగళవారం విచారణకు స్వీకరిస్తూ ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. తమపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాన ప్రక్రియను అడ్డుకోవాలని కోరుతూ సదాశివపేట మునిసిపల్ చైర్‌పర్సన్ పి. జయమ్మ, జనగాం మునిసిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, ఆందోల్‌జోగిపేట మునిసిపల్ చైర్‌పర్సన్ గూడెం మల్లయ్య, ఆలేరు మునిసిపల్ చైర్‌పర్సన్ వి. శంకరయ్య, జవహర్‌నగర్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ మేకల కావ్య హైకోర్టులో అప్పీళ్లు దాఖలు చేశారు. పిటిషనర్‌ల తరఫున సీనియర్ న్యాయవాది కె. వివేక్ రెడ్డి వాదనలు వినిపిస్తూ తెలంగాణ మునిసిపాల్టీస్ యాక్ట్ - 2019 సెక్షన్ 37లో అవిశ్వాస తీర్మానాన్ని ఎలా ఆమోదించాలన్న విధానాన్ని పేర్కొనలేదని తెలిపారు. అవిశ్వాస తీర్మాన ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన తదుపరి చర్యల ప్రస్తావన లేదని తెలిపారు. అవిశ్వాస తీర్మాన ప్రక్రియకు సంబంధించిన స్పష్టమైన రూల్స్ ఆమోదం పొందే వరకు అప్పీలుదారులపై అవిశ్వాస తీర్మానం పెట్టడం చెల్లదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మునిసిపాల్టీస్ యాక్ట్ - 1965లోని సెక్షన్ 46కు విరుద్ధంగా కొత్త మునిసిపాల్టీ చట్టంలోని సెక్షన్ 37 ఉందని వివరించారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం వివరణ ఇవ్వాలని పేర్కొంటూ మునిసిపల్‌శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, డైరెక్టర్ కం కమిషనర్, మునిసిపాల్టీలు ఉన్న ఆయా జిల్లాల కలెక్టర్‌లకు నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది.

ఈ నెలాఖరులోనే 'అసెంబ్లీ సమీక్షలు'

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం

గులాబి బాసును కలిసిన కేటీఆర్, హరీశ్

పార్లమెంట్ స్థానాల సమీక్షపై నివేదిక అందజేత

హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షను ఈ నెలాఖరులోనే నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఈ మేరకు కేటీఆర్, హరీశ్‌రావుకు నిర్దేశించారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా బీఆర్ఎస్ సమీక్షలు సోమవారంతో ముగిశాయి. ఈ సమీక్షల్లో పలువురు నేతలు, కార్యకర్తల నుంచి వచ్చిన సలహాలు, సూచనలతో కూడిన నివేదికను ఇద్దరు నేతలు కేసీఆర్‌కు అందించారు. మంగళవారం వారిద్దరూ ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌కు వెళ్లి కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ స్థానాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షలపై చర్చ జరిగింది. ఈ సమీక్షలను ఫిబ్రవరి మొదటి వారంలో నిర్వహించాలని అనుకున్నా దాన్ని ఇంకొంత ముందుకు జరపాలని నిర్ణయించారు. ఈ నెలాఖరు నుంచే వాటిని ప్రారంభించాలని దానికి తగిన కార్యాచరణ రూపొందించుకోవాలని కేసీఆర్ సూచించారు. ఈ సమీక్షలు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లోనే జరపాలని అనుకున్నారు. కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు పార్టీ సీనియర్ నేతలు హాజరవుతారు.

గొర్రెల స్కాం నిందితుడికి హైకోర్టులో ఎదురుదెబ్బ

- క్వాష్ పిటిషన్ డిస్మిస్

హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): గొర్రెల పెంపకం స్కాంలో నిందితునిగా ఉన్న మేడ్చల్ జిల్లా పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ముంత ఆదిత్య కేశవ సాయికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. గొర్రెల పెంపకం పథకంలో అవినీతికి పాల్పడ్డారని, అక్రమంగా తప్పుడు ఖాతాల్లోకి నిధులను మళ్లించారంటూ గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయడానికి మంగళవారం హైకోర్టు నిరాకరించింది. ఈ కేసుతో తనకు ఎటువంటి సంబంధం లేదని, గొర్రెల ఫిట్‌నెస్ పరిశీలన, సర్టిఫికెట్‌ల జారీ వంటి తనకు కేటాయించిన విధులను మాత్రమే తాను నిర్వహించానని ఆయన తెలిపారు. నిధులకు సంబంధించిన ఏ బాధ్యతలు తనకు లేవని, అందువల్ల కేసును కొట్టివేయాలని కోరుతూ ఏ-4గా ఉన్న ఆయన హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ మాధవీదేవి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తర ఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ గత ఏడాది ఆగస్టులో లావాదేవీలు జరిగితే అదే ఏడాది డిసెంబరులో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత కేసు పెట్టారని పేర్కొన్నారు. ఈ కేసులో ఏ-1పై కఠిన చర్యలు తీసుకోవద్దని ఇదే హైకో ర్టు ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో తనకు సైతం అవే ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఏసీబీ తరఫున న్యాయవాది విద్యాసాగర్ రావు వాదనలు వినిపిస్తూ.. గొర్రెల ట్యాగింగ్, లోడింగ్, ఫొటోగ్రఫీ, పోర్టల్‌లో వివరాల నమోదు వంటి విధులకు పిటిషనర్ బాధ్యుడని తెలిపారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. సోమవారం సాయంత్రమే ఈ కేసును ఏసీబీకి అప్పగించినట్టు ప్రభుత్వం పేర్కొందని, ఈ దశలో జోక్యం చేసుకోవడం భావ్యం కాదని పేర్కొంటూ క్వాష్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించింది.

కాంగ్రెస్‌లో పోటాపోటీ!

లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక కసరత్తు ముమ్మరం.. నెలాఖరులో పీఈసీ భేటీ.. 2, 3 పేర్లు కేంద్రానికి

- ఖమ్మం నుంచి అయితే సోనియా.. లేకుంటే నువ్వా.. నేనా?
- రేసులో రేణుకా చౌదరి, పొంగులేటి సోదరుడు, ఇతరులూ
- నల్లగొండ, భువనగిరిల్లో ముగ్గురు నేతల ప్రయత్నాలు
- మల్కాజిగిరి సీటుపై కుసుమ్, మైనంపల్లి, ఇతరులూ ఆశ
- నిజామాబాద్‌లో దిల్ రాజు?
- వరంగల్‌లో అద్దంకి దయాకర్?

హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 నియోజకవర్గాల్లో కనీసం 12 సీట్లు గెలుచుకోవాలన్న లక్ష్యంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. ఆ దిశగా దీటైన అభ్యర్థుల ఎంపికపై కసరత్తును ముమ్మరం చేసింది. సామాజిక సమీకరణలు, గెలుపు అవకాశాలు, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను పరిగణనలోకి తీసుకుని పార్టీ ముఖ్య నాయకులు ప్రాథమికంగా ఒక అవగాహనకు వచ్చినట్లు తెలుస్తోంది. నెలాఖరులో జరిగే ప్రదేశ్ ఎన్నికల కమిటీ(పీఈసీ) సమావేశంలో చర్చించి.. నియోజకవర్గానికి ఇద్దరు లేదా ముగ్గురు చొప్పున పేర్లను కేంద్ర ఎన్నికల కమిటీకి పంపనున్నట్లు చెబుతున్నారు. వీటిలో ఖమ్మం స్థానానికి పోటీ తీవ్రంగా ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పోటీ చేయాలంటూ ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీని కోరుతూ టీపీసీసీ ఇప్పటికే తీర్మానాన్ని ఆమోదించి పంపిన సంగతి తెలిసిందే. ఆరోగ్య పరిస్థితుల రీత్యా ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలా.. వద్దా అన్న సందిగ్ధంలో సోనియా ఉన్నట్లు చెబుతున్నారు. పోటీకి ఆమె అంగీకరిస్తే ఖమ్మం నుంచే పోటీ చేయించాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే ఒక స్పష్టతకు వచ్చింది. ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉండాలని ఆమె నిర్ణయించుకుంటే ఇక్కడ అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఖమ్మం టికెట్ తనకే దక్కుతుందన్న ధీమాతో కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి ఉన్నారు. మరో వైపు, తన సోదరుడు ప్రసాద్‌రెడ్డికి ఖమ్మం టికెట్ ఇప్పించుకునేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాకు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ వ్యాపారవేత్త వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ దక్కని మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వర్‌రావు, పాలేరు నియోజకవర్గ నేత రాయల నాగేశ్వర్‌రావు తదితరులూ తమవంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇక, అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట టికెట్ దక్కని పటేల్ రమేశ్ రెడ్డికి లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ టికెట్ హామీ ఇచ్చారు. ఇక్కడి నుంచి పోటీకి తాను సిద్ధమని మాజీ మంత్రి జానారెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఆయనకు నల్లగొండ టికెట్ ఇస్తే.. రమేశ్ రెడ్డిని భువనగిరి నుంచి పోటీ చేయించే అవకాశం ఉన్న ట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కానీ, భువనగిరి టికెట్‌పైనే ఆశలు పెట్టుకుని టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్ రెడ్డి కొద్ది నెలులుగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నల్లగొండ, భువనగిరి సీట్లు ఎట్లా సర్దుబాటు చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. మల్కాజిగిరి నుంచి టీపీసీసీ మాజీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కుసుమ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పేర్లు పరిశీలనలో ఉన్నాయి. వీరిద్దరూ కాకుండా అనూహ్యంగా కొత్త పేర్లు కూడా తెరపైకి వచ్చే అవకాశం ఉంది. దావోస్ పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి వెళ్లే ముందు సదరు నేతలు ఆయన్ను కలిసి మల్కాజిగిరి సీటును తమకు కేటాయించాలంటూ కోరారు. ఆ నియోజకవర్గం ఇన్‌చార్జిగా ఉన్న తుమ్మల నాగేశ్వర్‌రావునూ వారు కలిసి అభ్యర్థించారు. హైదరాబాద్ నుంచి టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అజారుద్దీన్, పార్టీ నేత ఫిరోజ్ ఖాన్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. మహబూబ్‌నగర్ నుంచి ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి, ప్రముఖ ఫార్మా కంపెనీ అధినేత ఒకరి పేరు ప్రధానంగా పరిశీలనలో ఉంది. నిజామాబాద్ నుంచి ప్రముఖ సినీ నిర్మాత దిల్‌రాజు పేరు ప్రధానంగా పరిశీలిస్తున్నారు. జహీరాబాద్ నుంచి సురేశ్ షెట్కార్, మహబూబాబాద్ నుంచి కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. మహబూబాబాద్ సీటును లంబాడాలకు కేటాయిస్తున్న నేపథ్యంలో ఆదిలాబాద్ సీటును ఆదివాసీ నేతకు కేటాయించే అవకాశం ఉంది. ఇక, ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాలకు సంబంధించి నాగర్‌కర్నూల్ నుంచి ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, వరంగల్ నుంచి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, పెద్దపల్లి నుంచి గడ్డం వివేక్ కుమారుడు వంశీ పేర్లు ప్రధానంగా పరిశీలిస్తున్నారు.



రేపు బూత్ లెవల్ ఏజెంట్లతో ఖర్గే సమావేశం

లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న కాంగ్రెస్.. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించిన బూత్ లెవల్ ఏజెంట్లతో గురువారం ఎల్బీ స్టేడియంలో సమావేశం నిర్వహిస్తోంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సమావేశం జరగనుంది. దీనికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరు కానున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, పార్టీ ముఖ్య నేతలూ పాల్గొననున్న ఈ భేటీలో లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై బూత్ లెవల్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేయనున్నారు. సమావేశానికి తరలి రావాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం వారికి పిలుపునిచ్చారు.

తెలంగాణలోనే రిచెస్ట్.. రంగారెడ్డి జిల్లా

2,3 స్థానాల్లో హైదరాబాద్, సంగారెడ్డి

తలసరి ఆదాయం ఆధారంగా గుర్తింపు

తెలంగాణ ఎకానమీ -2023 నివేదిక

హైదరాబాద్, జనవరి 23 : రాష్ట్రంలోనే అత్యంత ధనిక జిల్లాగా రంగారెడ్డి జిల్లా నిలిచింది. తెలంగాణ ఎకానమీ-2023 పేరిట రాష్ట్ర ప్రణాళికా విభాగం ఓ నివేదిక విడుదల చేసింది. ఇందులో తలసరి ఆదాయం ప్రకారం రాష్ట్రంలోనే అత్యంత ధనిక జిల్లాల జాబితాను పేర్కొంది. అత్యధిక తలసరి ఆదాయం కలిగిన జిల్లాల జాబితాలో రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాలు వరుసగా తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, నల్లగొండ, మహబూబ్‌నగర్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలు వరుసగా ఆ తర్వాతి స్థానాలు దక్కించుకున్నాయి.

తెలంగాణ ఎకానమీ-2023 ప్రకారం రంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం రూ.8,15,996. రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ జిల్లా తలసరి ఆదాయం రూ. 4,03,214. మూడో స్థానంలో నిలిచిన సంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం రూ. 3,08,166గా ఉంది. ఈ గణాంకాల ప్రకారం హైదరాబాద్ వాసుల కంటే రంగారెడ్డి జిల్లా వాసులే ఎక్కువ ఆదాయం ఆర్జిస్తున్నారు. ఐటీ హబ్ కారణంగానే రంగారెడ్డి రిచెస్ట్ జిల్లాగా మారిందని నిపుణులు చెబుతున్నారు. స్థూల జిల్లా దేశీయోత్పత్తి (జీడిడిపి) పరంగా కూడా తెలంగాణలోని జిల్లాల జాబితాలో హైదరాబాద్ రెండో స్థానంలో ఉంది. జిల్లా తలసరి ఆదాయం ఆ ప్రాంతంలోని వ్యక్తుల సంవత్సర సగటు ఆదాయాన్ని తెలియజేస్తోంది. ఇక, తలసరి ఆదాయం ఆధారంగా దేశంలో టాప్-10 ధనిక రాష్ట్రాల జాబితాలో తెలంగాణ మూడో స్థానంలో ఉంది. ఈ జాబితాలో సిక్కిం మొదటి స్థానంలో ఉండగా.. గోవా రాష్ట్రం రెండో స్థానంలో ఉంది.

న్యాయపాలన శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డి టౌన్, జనవరి 23: న్యాయపాలన(అడ్మినిస్ట్రేటివ్ ఆఫ్ జస్టిస్) 2023-24 సంవత్సరంలో శిక్షణ పొందేందుకు జిల్లాలోని అర్హులైన బీసీ న్యాయశాస్త్ర పట్టభద్రుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. అభ్యర్థి, అతని తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50లక్షలు, పట్టణ పరిధిలో రూ.2 లక్షలు ఉండకుండా ఉండాలి. శిక్షణ కాలంలో మూడు సంవత్సరాల పాటు నెలకు రూ.1000 చొప్పున సబ్సిడీ రూపేణ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. మొదటి సంవత్సరంలో పుస్తకాలు, ఫర్నిచర్ కొనుగోలు నిమిత్తం రూ.3వేలు మంజూరు చేయబడునని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు శిక్షణ నిమిత్తం జిల్లాలోని వివిధ కోర్టులలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గవర్నమెంట్ ప్లీడర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లకు అనుసంధానం చేయబడునని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఈనెల 31 వరకు అందించాలని సూచించారు.

26న మాంసం విక్రయాలు జరపొద్దు

కామారెడ్డి టౌన్, జనవరి 23: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈనెల 26న కామారెడ్డి మున్సిపల్ పరిధిలో మాంసం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ దేవేందర్ తెలిపారు. మటన్, చికెన్, చేపల మాంసంను నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడైన విక్రయాలు జరిపితే కేసులు నమోదు చేయడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని తెలిపారు.



ఎస్పీ కార్యాలయానికి తరలివచ్చిన సూర్యభాయ్ యూత్ సభ్యులు

గంజాయి విక్రయాలను అరికట్టాలి

కామారెడ్డి టౌన్, జనవరి 23: కామారెడ్డి పట్టణంలో గత కొన్ని రోజులుగా గంజాయి విక్రయాలు విపరీతంగా సాగుతున్నాయని వాటిని అరికట్టాలని కామారెడ్డి సూర్యభాయ్ యూత్ సభ్యులు ఎస్పీ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి రవాణా, సరఫరా చేస్తున్న కారణంగా ఈ ప్రాంత వాసులపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావం చూపుతుందని తెలిపారు. కామారెడ్డి పట్టణంలో టెన్త్ క్లాస్, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు గంజాయి మత్తుకు బానిసలవుతున్నారని దీనికి తోడు రోడ్డు ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల గంజాయి మత్తులో సూర్యకాంత్ పై దాడి చేయడం, క్యాసంపల్లి శివారులో గంజాయి నూనెను సరఫరా చేయడం చూస్తుంటే గంజాయి ఏ విధంగా అమ్మకాలు జరుపుతున్నారో అర్థం చేసుకోవచ్చని వెంటనే పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నివారణకు చర్యలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం సూర్య, అరవింద్‌కుమార్, శ్రీకాంత్, మహేష్, గౌస్, అరుణ్, సాజిద్, శశి తదితరులు పాల్గొన్నారు.



స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఏడీఏ అపర్ణ

స్టాక్‌ను ఎప్పటికపుడు రిజిస్టర్‌లో నమోదు చేయాలి

● ఏడీఏ అపర్ణ

దోమకొండ, జనవరి 23: విత్తనాల దుకాణాదారులు రైతులకు విక్రయించే సీడ్స్, ఫర్టిలైజర్, పెస్టిసైడ్‌లకు సంబంధించి పూర్తి వివరాలు ప్రతి రోజూ రిజిస్టర్‌లలో నమోదు చేయాలని ఏడీఏ అపర్ణ అన్నారు. మంగళవారం ఆమె దోమకొండలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ మొబైల్‌లో కొత్త యాప్‌ల ద్వారా వచ్చే రూట్‌లలోని దుకాణాలను తనిఖీ చేసి ఉన్నతాధికారులకు నివేదికను అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే దుకాణాదారులు వారి వద్ద ఉన్న యూరియా, డీఏపీ రైతులకు విక్రయిస్తే వాటి వివరాలు, స్టాక్ వివరాలు ఈపాస్ మీషన్‌లో నమోదు చేయాలన్నారు. నిబంధనలు పాటించని దుకాణాల యజమానులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించరాదని, ఎవరైన అలాంటి విత్తనాలు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏవో పవన్ కుమార్ ఉన్నారు.

రుణాలను గడువులోపు చెల్లించాలి

● విండో చైర్మన్ భూమయ్య

భిక్కనూరు, జనవరి 23: భిక్కనూరు విండోలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు తీసుకున్న సభ్యులు గడువులోపు చెల్లించాలని విండో చైర్మన్ గంగల భూమయ్య అన్నారు. మంగళవారం విండో చైర్మన్ అధ్యక్షతన విండో పాలకవర్గం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీసుకున్న రుణాలు గడువులోపు చెల్లించని వారికి నోటీసులు అందజేయనున్నట్లు తెలిపారు. విండో అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం విండో అభివృద్ధికి చేపట్టాల్సిన పనులపై పాలకవర్గం సభ్యులు చర్చించారు. ఈ కార్యక్రమంలో విండో ఉపాధ్యక్షుడు ముచ్చర్ల రాజిరెడ్డి, డైరెక్టర్లు మహిపాల్‌రెడ్డి, నర్సింలు, పోచయ్య, మల్లేషం, సాయిలు, వెంకటిగౌడ్, జ్యోతి, సాజిద్, జయమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

కామారెడ్డి టౌన్, జనవరి 23: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సుభాష్‌రోడ్డులోగల ఆయన విగ్రహానికి బీజేపీ, మున్సిపల్ వద్ద హిందూవాహిని, తపాస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ సమయంలో గాంధీజీ లాంటి నాయకులు అహింస అనే ఆయుధంగా చేసుకొని పోరాటం చేస్తుంటే సుభాష్ చంద్రబోస్ లాంటి నాయకులు యువకులను ప్రోత్సహిస్తూ ఆంగ్లేయుల దౌర్జన్యాన్ని అడ్డుకుంటూ స్వాతంత్ర భారతదేశాని కోసం పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు విపుల్‌జైన్, నరేందర్‌రెడ్డి, హిందూవాహిని సభ్యులు తరుణ్, అభిషేక్, వంశీ, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరు: మండల కేంద్రంతో పాటుగా మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని నేతాజీ విగ్రహాలకు, చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు, యువజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భిక్కనూరులో ఎంపీపీ గాల్‌రెడ్డి మాట్లాడుతూ నేటి యువత నేతాజీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చంద్రకాంత్‌రెడ్డి, నాయకులు ఇంద్రకరణ్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, యువజన సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్: మండలంలోని సంఘం తండాలో సేవా సంఘ్ ఫ్రెండ్స్ యూత్ వారి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని సంఘం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హరిప్రసాద్, దివ్యశ్రీ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ టౌన్: స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హిందు ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని మంగళవారం బాన్సువాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకులు , బీసీ విద్యార్థి సంఘం నాయకులు , తపస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు స్థానిక సంగమేశ్వర చౌరస్తాలో గల నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సాయుధ పోరాటంలో ఆంగ్లేయులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన వీరుడు సుభాష్ చంద్రబోస్ అని గుర్తు చేశారు. మీ రక్తాన్ని ధారపోయండి , మీకు స్వాతంత్ర్యాన్ని అందిస్తానని , తప్పు చేయనపుడు ఎవరికీ తలవంచనవసరం లేదని నేతాజీ చెప్పిన మాటలను స్మరణ చేసుకున్నారు. దేశం కోసం చావటానికి సాహసం చేయకపోతే దేశంలో బ్రతికే హక్కు ఎక్కడిదని బోస్ అన్నారని తెలిపారు. ప్రతీ ఒక్కరు దేశం నాకేం చేసింది అని కాకుండా , దేశం కోసం మనం ఏం చేస్తున్నామని ఆలోచించాలని , దేశ సమగ్రతను కాపాడటానికి ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లక్ష్మీనారాయణ , శ్రీనివాస్ , శంకర్‌గౌడ్ , సాయికిరణ్ , వెంకట్‌కిషన్ , సాయిరెడ్డి , సుధాకర్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు విజయ్‌కుమార్, రాఘవ, నవీన్, శ్రావణ్ , రంజిత్ , రాజు , ఉపాధ్యాయులు బూనేకర్ సంతోష్ , సందీప్‌రెడ్డి , తదితరులున్నారు.



సుభాష్ చంద్రబోస్‌కు నివాళ్లు అర్పిస్తున్న హిందూవాహిని నాయకులు

'విద్యాశాఖలో తిష్టవేసిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి'

కామారెడ్డిటౌన్,జనవరి 23:కామారెడ్డి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పాతుకుపోయిన పలువురు అధికారులు, ఉపాధ్యాయులపై తక్షణమే చర్యలు తీసుకోని నూతన అధికారులను నియమించాలని విద్యార్థిసంఘ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం డీఈవో రాజుకు అందుకు సంబంధించిన వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలోని గంజ్‌పాఠశాలలో పనిచేసే ప్రధానోపాధ్యాయుడు నీలం లింగం గత కొన్నినెలలుగా పాఠశాల ముఖం చూసిన దాఖలాలు లేవని అన్నారు.పాఠశాలకు రావడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు మా దృష్టికి తీసుకు రావడంతో వెళ్లి పరిశీలించామని తెలిపారు. అక్కడ నిజంగానే సదరు ప్రధానోపాధ్యాయుడు విధులకు హాజరు కావడంలేదని గుర్తించి పాఠశాలలో ఇతర సిబ్బందిని ఆరాతీయగా విద్యాశాఖ కార్యాలయంలో ఉంటాడనే విషయం తెలిసిందన్నారు. సదరు ప్రధానోపాధ్యాయుడు జిల్లా పరీక్ష విభాగం అధికారిగా సైతం విధులు నిర్వహిస్తున్నాడని తెలిపారు. అయితే కేవలం పరీక్షల సమయంలో తప్ప మిగిలిన సమయంలో పాఠశాలలోనే ఉండాల్సి ఉన్న విద్యాశాఖ కార్యాలయంలోనే ఉంటున్నాడని ఆరోపించారు. పాఠశాల వైపు అసలు కన్నెతి చూడకపోవడం, నిబంధనలకు విరుద్దంగా విద్యాశాఖ కార్యాలయంలోనేఎలా ఉంటాడని డీఈవో రాజును ప్రశ్నిస్తే స్టేట్ నుంచే సదరు అధికారిని నియమించారని సమాధానం ఇస్తున్నాడని తెలిపారు. సంవత్సరాల తరబడి ఒకే అధికారికి ఏ విధంగా విధులు కేటాయిస్తారని ప్రశ్నిస్తే దాటవేత ధోరణి ప్రదర్శించడమే కాకుండా ఇకమీదట పాఠశాలలోనే ఉండేలా చూస్తామని చెబుతుండడం విడ్డూరంగా ఉందని తెలిపారు. కేవలం విద్యాశాఖధికారి నిర్లక్ష్యం వల్లే ఇదంతా జరుగుతోందని మండిపడ్డారు. ఆయనే కాకుండా డీఎస్ఓ, ఏజీఎఫ్, డీసీఈబీలు సైతం ఏళ్ల తరబడి విధులునిర్వహిస్తున్నారని పాఠశాలల వైపు అంతంతా మాత్రమే వెళ్తున్నారని తెలిపారు. వెంటనే వారిని ఆ బాధ్యతల నుంచి తొలగించి ఇతరులను నియమించాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. ఈ విషయంలో విద్యార్థులకు న్యాయం చేయడం కోసం విద్యాశాఖ ఉన్నతాధికారులను సైతం కలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీడీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేందర్, బీవీఎం రాష్ట్రకార్యదర్శి విఠల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి భరత్, మండల అధ్యక్షుడు రోషన్, జిల్లా నాయకుడు ఫణి తదితరులు పాల్గొన్నారు.



డీఈవోకు వినతి పత్రం అందిస్తున్న విద్యార్థిసంఘనాయకులు

ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి కాపర్,ఆయిల్ చోరీ

నాగిరెడ్డిపేట , జనవరి 23 : మండలంలోని రాఘవపల్లి, ధర్మారెడ్డి గ్రామ శివారులోని పంట పొలాల వద్ద ఉన్న మూడు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు కాపర్ వైర్‌ను, ఆయిల్‌ను చోరీ చేసినట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ మనోరంజన్ తెలిపారు. మండలంలోని రాఘవపల్లి గ్రామ శివారులోని 25 కేవీఎస్ఎస్ 26, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి, ధర్మారెడ్డి శివారులోని 25 కేవీ ఎస్ఎస్ 31, ఎస్ఎస్ 43 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల నుంచి గుర్తు తెలియని దుండగులు రాత్రి వేళ కాపర్ వైర్‌ను, ఆయిల్‌ను చోరీ చేసుకుపోయినట్లు ఆయన తెలిపారు. ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైర్, ఆయిల్ చోరీ అయిన విలువ సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుందని ఏఈ తెలిపారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల నుంచి కాపర్ వైర్, ఆయిల్ చోరీ జరిగిన విషయమై మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఏఈ మనోరంజన్ తెలిపారు. విద్యుత్ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ రాజు తెలిపారు.

పెన్షన్ తొలగింపుపై ఎంపీడీవో నిలదీత

బిచ్కుంద, జనవరి 23: మండలంలోని గుండె కల్లురు, గుండెనెమలి గ్రామాలకు చెందిన అర్హులైన వారి పింఛన్లను ఎంపీడీవో ఆనంద్ తొలగించడంపై సమాధానం చెప్పాలని ప్రజాప్రతినిధులు, నాయకులు నిలదీశారు. రెండు గ్రామాలకు చెందిన పెన్షన్‌దారులు గ్రామాల్లో ఉండడం లేదనే కారణాలు చూపుతూ ఎంపీడీవో లాగిన్ ద్వారా వారి పెన్షన్ నిలిపివేయడం జరిగినట్టు విచారణ చేపట్టకుండా ఎలా తొలగిస్తారని ఎంపీడీవోపై మండిపడ్డారు. పెన్షన్ల తొలగింపులో ఎలాంటి పొరపాటు చేయలేదని కంప్యూటర్ ఆపరేటర్ ఏమైన పొరపాట్లు చేశారా తాను విచారించి తొలగించబడిన అర్హులైన పెన్షనర్లు పునరుద్ధరిస్తానని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కమల్‌కిషోర్‌బట్వాడ్, మాజీ యన్‌డీసీసీ డైరెక్టర్ వెంకట్రాంరెడ్డి, ఎంపీటీసీ సురేష్, నాగనాథ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీయూ సౌత్ క్యాంపస్‌లో కృత్రిమ జలాశయాల నిర్మాణానికి స్థల పరిశీలన

భిక్కనూరు, జనవరి 23: భిక్కనూరు మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో గల తెలంగాణ యూనివర్సిటీ సౌత్‌క్యాంపస్‌లో కృత్రిమ జలాశయాల నిర్మాణానికి మంగళవారం క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్‌గౌడ్, ఏపీవో రాధిక స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సౌత్‌క్యాంపస్‌లో అంతర్గత జలాల పెంపుకు సౌత్‌క్యాంపస్‌లో మూడు కృత్రిమ జలాశయాలను ఉపాధి హామీ పథకంలో బాగంగా చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరీ, గ్రామపంచాయితీ కార్యదర్శి బాబు, ఏపీఆర్వో పిట్ల సరిత, డాక్టర్ అంజయ్య, నారాయణ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు

బీబీపేట, జనవరి 23: బీబీపేట మండల కేంద్రానికి చెందిన కాటమ్ సంతోష్ మద్యం తాగి వాహనం నడిపినందున కోర్టుముందు హాజరుపరచగా రెండో తరగతి జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ప్రతాప్ మూడురోజుల జైలుశిక్షతో పాటు రూ.300 జరిమానా విధించినట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, మద్యం తాగి వాహనం నడిపితే కఠిన శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు.

యువకులకు క్రికెట్, వాలీబాల్ కిట్ల పంపిణీ

మద్నూర్, జనవరి 23: డోంగ్లీ మండలంలోని మాధన్ హిప్పర్గ గ్రామ పంచాయతీ పరిధిలో యువకుల కోసం క్రికెట్, వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడుతూ యువకులు దేహధారుఢ్యం కలిగి ఉండాలని, ఆరోగ్య పరంగా అవసరమన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

నాగిరెడ్డిపేట, జనవరి 23: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు నాణ్యమైనా భోజనాన్ని అందించాలని జడ్పీటీసీ మనోహర్ రెడ్డి కోరారు. ఆయన మంగళవారం మోడల్ స్కూల్లో మధ్యాహ్నం భోజన్నాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. పాఠశాలలో విద్యార్థులు కూర్చుని భోజనం చేయడానికి సరైన డైనింగ్ హాల్ సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు నేలపై కూర్చుని మధ్యాహ్నం భోజనం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పాఠశాలలో ఉన్న వివిధ సమస్యలను ఆయన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నెల రోజులుగా తమకు మధ్యాహ్న భోజనంలో గుడ్డు పెట్టడం లేదని విద్యార్థులు జడ్పీటీసీ దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, విద్యార్థులకు పౌష్టికాహారంను అందించాలన్నారు. పాఠశాలలో భోజనం సరిగా లేకపోవడం వల్ల చాలామంది విద్యార్థులు ఇంట్లో నుంచి టిఫిన్ బాక్సులు తెచ్చుకొని పాఠశాలలో భోజనం చేస్తున్నారన్నారు. మంగళవారం పాఠశాలలో 377మంది విద్యార్థులు హాజరు కాగా అందులో కేవలం 154 మంది విద్యార్థులు స్కూల్లో మధ్యాహ్నం భోజనం చేశారని , మిగతా 223 మంది విద్యార్థులు స్కూల్లో భోజనం సరిగ్గా లేక పోవడంతో ఇంటి నుంచి భోజనం తెచ్చుకున్నారని ఆయన తెలిపారు. విద్యార్థులకు గుడ్డు ఎందుకు పెట్టడం లేదని మధ్యాహ్న భోజన నిర్వాహకున్ని ప్రశ్నించగా కోడి గుడ్డు రేటు ఐదు రూపాయల నుంచి ఏడు రూపాయలకు పెరిగినందున పెట్టడం లేదని గత ఆరు నెలలుగా తమకు మధ్యాహ్న భోజన డబ్బులు రావడం లేదని నిర్వాహకుడు సమాధానం ఇచ్చినట్లు జడ్పీటీసీ తెలిపారు. ఇప్పటి కైనా విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్నిఅందించాలని ఆయన ప్రిన్సిపాల్ శ్రీలతను ఆదేశించారు. నాణ్యమైన భోజనాన్ని అందికపోతే తాము జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఆయన వెంట ఎస్ఎంసి చైర్మన్ దివిటి కిష్టయ్య, మండల టీఆర్ఎస్ పార్టీ నాయకుడు బాబురావు ఉన్నారు.



మోడల్ స్కూల్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న జడ్పీటీసీ

పుల్కల్ శివారులో చిరుత సంచారం

బిచ్కుంద,జనవరి23:మండలంలోని పుల్కల్, హస్గుల్ గ్రామాల శివారులో చిరుత పులి సంచారంతో వ్యవసాయ రైతులు, కూలీలు భయాం దోళనకు గురవుతున్నారు. సోమవారం సాయంత్రం పుల్కల్ గ్రామానికిచెందిన రైతులు వ్యవసాయ పనులు ముగించుకుని తిరిగి వస్తుండగా హస్గుల్ శివారులో పొలంలో చిరుతపులి వెళ్లడాన్ని చూసి భయాందోళనకు గురై గ్రామపెద్దలకు తెలిపారు. వైస్ ఎంపీపీ రాజు పటేల్ అటవీశాఖ అధికారులు సమాచారం తెలుపడంతో మంగళవారం ఉదయం అటవీ శాఖడిప్యూటీ అధికారులు రఘుపతి,స్వామి, అభిలాష్‌లు చిరుత సంచరించిన ప్రదేశాన్ని పరిశీలించారు.చిరుతపంజాలను పరీక్షించి ఉన్నతాధికారులకు నివేదికను సమర్పిస్తామని రైతులు, కూలీలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.



చిరుత అడుగులను పరిశీలిస్తున్న అటవీశాఖాధికారులు

ఓటర్ జాబితా తప్పులను సవరించాలి

మద్నూర్, జనవరి 23: ఓటరు జాబితాలో తప్పులను జాగ్రత్తగా సవరించాలని తహసీల్దార్ ముజీబ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యంలో బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఒక రెండు చోట్ల నమోదు ఉన్నట్లయితే వాటిలో ఒకదానిని తొలగించాలన్నారు. మరణించిన వారి పేర్లను తొలగిం చాలని ఆదేశించారు. ఇటీవల ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవడానికి రెండు రోజులు అవకాశం కల్పిం చగా పలువురు తమ పేర్లను నమోదు చేసుకున్నార న్నారు.రాబోయే ఎన్నికల నాటికి సవరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ విజయ్, ఆర్ఐ శంకర్, ఆయా గ్రామాల బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

అయోధ్య రాముడి ఆలయానికి తరలిన పలువురు

భిక్కనూరు, జనవరి 23: భిక్కనూరు మండలంలోని అంతంపల్లి గ్రామ సర్పంచ్ చిట్టెడి మధుమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు ఈ నెల 20న ప్రత్యేక వాహనంలో అయోధ్య శ్రీ రాముడి ఆయలానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం స్వామివారిని దర్శించుకోవడం జరిగిందని, అయోధ్య రామ మందిరం చూడటానికి రెండు కళ్లు చాలవని, ఎంతో అద్భుతంగా నిర్మించారన్నారు. ఆలయంలో స్వామివారిని ప్రతిష్ఠించిన మరుసటి రోజునే నేరుగా దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి,తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్

కామారెడ్డి టౌన్, జనవరి 23: కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని రెండోవార్డు కౌన్సిలర్ సుతారి రవి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ప్రభుత్వ సలహాదారు,మాజీ మంత్రి షబ్బీర్‌అలీ సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన కౌన్సిలర్‌కు కాంగ్రెస్ కండువా కప్పి షబ్బీర్‌అలీ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, ఉరు దోండ రవి,ప్రవీణ్, భీంరెడ్డి,రవీందర్‌గౌడ్, జమిల్, పంపరి లక్ష్మన్, గోనె శ్రీని వాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మహ్మద్‌నగర్ తహసీల్ కార్యాలయంలో ధరణి సేవలు

నిజాంసాగర్, జనవరి 23: నూతనంగా ఏర్పడ్డ మహ్మద్‌నగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ధరణి సేవలు ప్రారంభించినట్లు తహసీల్దార్ క్రాంతి కుమార్ తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకునే రైతులు, ప్రజలు ముందుగా మీ సేవలో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ధరణి ఆపరేటర్ ప్రియ, సానిక నాయకులు విజయ్ కుమార్, సొసైటీ చైర్మన్ వాజీద్ అలీ, రామాగౌడ్, మిడత సాయిలు,మైత్రి సాయాగౌడ్, మహ్మద్ రఫి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

షబ్బీర్‌అలీని కలిసిన నియోజకవర్గ నాయకులు

కామారెడ్డిటౌన్/మాచారెడ్డి, జనవరి 23: మాజీమంత్రి షబ్బీర్‌అలీ ప్రభుత్వ సలహదారునిగా నియామకమైన సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోకామారెడ్డి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ నాయకులు శిరీష్‌గౌడ్, అజరుద్దిన్, ప్రేమ్ కుమార్‌గౌడ్, భైరవ్, ప్రసాద్‌రెడ్డి,ఘన్‌పూర్,కాకుల గుట్టతాండ నాయకులు పాల్గొన్నారు.

భవిత సెంటర్‌లో ఫిజియోథెరపీ

నసురుల్లాబాద్, జూన్ 23: నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో మంగళవారం సమగ్ర శిక్ష కామారెడ్డి ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈవో నాగేశ్వర రావు మాట్లాడుతూ ఇంటి దగ్గర చేయాల్సిన వ్యాయామాల గురించి తల్లిదండ్రులకు సూచనలు సలహాలు ఇచ్చారు. సమగ్ర శిక్ష కామారెడ్డి ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం మండలంలోని ఉచిత ఫిజియో థెరపీ క్యాంప్ నిర్వహించడం జరుగు తుందని అన్నారు. అలాగే ఫిజియో థెరపీస్ట్ డాక్టర్ మనీషా ఇంటి దగ్గర చేయాల్సిన వ్యాయామాల గురించి తల్లిదండ్రులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానికంగా నివాసం ఉంటున్న దివ్యాంగ విద్యార్థికి వీల్‌చైర్‌ను సర్పంచ్ అరిగే సాయిలు, స్థానిక నాయకుల చేతుల మీదుగా అందించారు.



నసురుల్లాబాద్‌లో వికలాంగుల విద్యార్థికి వీల్ చైర్ అందజేస్తున్న ఎంఈవో నాగేశ్వర్‌రావు

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్ - హనుమాన్
శాంతి - గుంటూరు కారం
ప్రియా 70 - నా సామి రంగ
ప్రియా 35 - సైంధవ్

బాన్సువాడ

మహేశ్వరి - గుంటూరు కారం
వెంకటేశ్వర - హనుమాన్

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	100	160	180
వెన్‌కాబ్(కిలో)	:	100	180	210

